

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ పేపర్, చానల్‌లో పనిచేయుటకు జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు, మండల రిపోర్టర్స్ కావలెను. ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి 79936 13224

ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శనివారం 14-02-2026 సంపుటి :02 సంచిక : 125 పేజీలు :04 వెల : 3.00

# మున్సిపల్ ఎన్నికలు-సత్తా చాటిన హస్తం పార్టీ




హైదరాబాద్, ఫిబ్రవరి 13: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. స్వాతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు.నా భార్య గెలుపు.. పవన్ కళ్యాణ్‌కు ఇదే నా గిఫ్ట్: నాగేశ్వరరా38 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం.

## ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడకండి

### గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పిన కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 13

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెరుగైన ఫలితాలు సాధించిందని వ్యాఖ్యానించారు.మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు.

2



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక


# డబ్బులు తీసుకోండి



ఓటు మాత్రం విజిల్‌కు వేయండి: విజయ్
తమిళనాడులోని అధికార ద్రవిడ మున్నేత్ర కళగంపై తమిళగ వెత్రి కళగం నేత, నటుడు విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అధికార దుర్వినియోగం, అవినీతికి డీఎంకే పాల్పడుతోందని అన్నారు.

సేలం: తమిళనాడులోని అధికార ద్రవిడ మున్నేత్ర కళగం (డీఎంకే)పై తమిళగ వెత్రి కళగం(ుఎఖ) నేత, నటుడు విజయ్ (ఎఙయిఖుఎ) తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అధికార దుర్వినియోగం, అవినీతికి డీఎంకే పాల్పడుతోందని అన్నారు. 'వాళ్ల ఇస్తున్న డబ్బులు తీసుకోండి...కానీ విజిల్‌కు అండగా నిలవండి' అని ఓటర్లకు పిలుపునిచ్చారు.

జగన్ హయాంలో అసెంబ్లీని బూతుల అడ్డాగా మార్చారు.. సీఎం చంద్రబా

ఎన్నికలకు ముందు కలైంగర్ పథకం కింద లబ్ధిదారులైన 1.31 కోట్ల మంది మహిళలకు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాలకు కలిపి రూ.3,000, సమ్మర్ స్పెషల్‌గా రూ.2,000 వారి ఖాతాల్లో స్టాలిన్ ప్రభుత్వం జమచేసింది. దీనిపై సేలంలో శుక్రవారంనాడు జరిగిన టీవీకే ప్రచార ర్యాలీలో విజయ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని, టీవీకే మంచిచేసే పార్టీ అని అన్నారు. 'మంచికి ఓటు వేస్తారా? దుష్టశక్తికి ఓటు వస్తారా' అని ప్రశ్నించారు. 'డబ్బులు తీసుకోండి. కానీ విజిల్ (టీఎంకే గుర్తు) ఊదండి' అని కోరారు.

సమ్మర్ ఈ ఏడాది మాత్రమే వస్తుందా?

ప్రత్యేక సమ్మర్ అలవెన్స్‌గా డీఎంకే ప్రభుత్వం రూ.2,000 ప్రకటించడాన్ని విజయ్ ప్రశ్నించారు. 'సమ్మర్ అనేది ఈ ఏడాది మాత్రమే ప్రత్యేకంగా వస్తుందా?. అసలు కారణం అది కాదు. ప్రతి ఇంట్లో, వీధిలో విజిల్ సౌండ్ వినిపిస్తోంది. టీవీకేకు, విజిల్‌కు పెరుగుతున్న మద్దతు, ముఖ్యంగా మహిళల్లో కనబడుతున్న ఆదరణ చూసి స్టాలిన్ బెదిరిపోతున్నారు' అని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పాలించే అనుభవం లేదంటూ డీఎంకే చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. అవినీతి చేయడంలో డీఎంకేకు ఉన్న అనుభవం తమకు లేదన్నారు. ప్రజలను ఫూల్స్ చేస్తున్న వారు, అధికారంలో ఉన్నవారినే తాను వ్యతిరేకిస్తున్నానని అన్నారు. తాను సుపరిపాలన అందిస్తానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, బూటకపు హామీలు ఇవ్వనని చెప్పారు.

టీవీకే ఈవెంట్లకు వచ్చే వాళ్ల సంఖ్యను 4,998 మందికే పరిమితం చేయడం, ఐడెంటిటీ కార్డులను వెరిఫై చేయడం వంటి ఆంక్షలు విధిస్తుండటాన్ని విజయ్ తప్పుపట్టారు. ఎప్పటికిప్పుడు ఎస్ఓపీలను మారుస్తున్నారని, అయితే స్టాలిన్ ఆపరేటింగ్ ప్రొసీజర్ తనకు బాగా తెలుసునని అన్నారు. కరూర్ బాధితులకు న్యాయం జరిగేంత వరకూ తాను పోరాటం సాగిస్తానని హామీ ఇచ్చారు.

# ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడకండి



హైదరాబాద్, ఫిబ్రవరి 13
మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ వేదికగా కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని వ్యాఖ్యానించారు. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో మనం ఓడిపోయామని బాధపడొద్దని గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నవాళ్లు చరిత్రలో కలిశారని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు బాగా పనిచేశారని కేటీఆర్ ప్రశంసించారు. 117 స్థానాల్లో మాకు మంచి ఫలితాలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. పలు జిల్లాల్లో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని విమర్శించారు. సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోటీ చేశామన్న కేటీఆర్.. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకునేందుకే సీపీఐతో కలిసి పోరాడామని చెప్పుకొచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

# ప్రజా పాలన ఫలితమే ఈ విజయం




తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.హైదరాబాద్: తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్?లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

# రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునే పీఎం రాహత్




నూతన ప్రధాన మంత్రి కార్యాలయం సేవా తీర్థ్‌ను నేడు ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ ఆర్థికసాయం అందించేందుకు పీఎం రాహత్ పథకాన్ని కూడా ప్రారంభించారు.ఢిల్లీ: ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను ఇవాళ (శుక్రవారం) ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది.పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశించారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.







# రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్

ఐపీఎల్ 2026 సమరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. తాజాగా రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ కెప్టెన్‌ను ప్రకటించింది. యువ ప్లేయర్ రియాన్ పరాగ్.. ఈ సీజన్‌లో ఆర్ఆర్‌కు నాయకత్వం వహించనున్నాడు.ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 సమరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో భాగంగా పలు ఫ్రాంచైజీల్లో పలు కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ కెప్టెన్‌ను ప్రకటించింది. యువ ప్లేయర్ రియాన్ పరాగ్.. ఈ సీజన్‌లో ఆర్ఆర్‌కు నాయకత్వం వహించనున్నాడు. ఈ మేరకు జట్టు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.అయితే ఐపీఎల్ 2026 వేలంలో ఇప్పటి వరకు రాజస్థాన్‌కు కెప్టెన్‌గా ఉన్న సంజు శాంసన్.. చెన్నై సూపర్ కింగ్స్‌కు ట్రేడ్ ద్వారా వెళ్లిన విషయం తెలిసిందే. ఎన్నో ఏళ్లుగా సీఎస్కేకు ప్రాతినిధ్యం వహించిన రవీంద్ర జడేజా ఆర్ఆర్‌కు వెళ్లగా.. సంజు చెన్నైకి వచ్చాడు. అయితే జడేజా, యశస్వి జైస్వాల్‌లలో ఒకరికి కెప్టెన్‌గా అవకాశం వస్తుందని క్రికెట్ వర్గాలు అంచనా వేశాయి. అనూహ్యంగా రియాన్ పరాగ్‌కు ఛాన్స్ దక్కింది. గత సీజన్‌లోనూ సంజుకు బదులు రియాన్ పలు మ్యాచుల్లో జట్టును నడిపించిన సంగతి తెలిసిందే.




# అతడు సక్సెస్ అవ్వలేడు

## అభిషేక్ శర్మను ఎగతాళి చేసిన పాక్ మాజీ ప్లేయర్

టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం భారత్-పాక్ తలపడనున్నాయి. దీనికి ముందు టీమిండియా స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మపై పాక్ మాజీ పేసర్ మహ్మద్ ఆమీర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు.అతడు సక్సెస్ అవ్వలేడు.. అభిషేక్ శర్మను ఎగతాళి చేసిన పాక్ మాజీ ప్లేయర్ ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఫిబ్రవరి 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్-పాకిస్థాన్ హైవోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు పాక్ మాజీ పేసర్ మహ్మద్ ఆమీర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. అభిషేక్ శర్మ బ్యాటింగ్ టెక్నిక్‌పై తీవ్ర విమర్శలు చేశాడు. అతడు ఓ స్లాగర్(బంతిని బలంగా బాదడం) అంటూ ఎగతాళి చేశాడు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చకు దారి తీశాయి.'అభిషేక్ శర్మ ఆడే విధానం చూస్తుంటే నాకు అతడు ఓ స్లాగర్ లాగే అనిపిస్తున్నాడు. ప్రతి బంతిని బలంగా కొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇలాంటి ఆటతీరు ప్రదర్శిస్తే.. ఎప్పుడో ఒకసారి మాత్రమే సక్సెస్ అవ్వగలరు. అభిషేక్ శర్మ సక్సెస్ అయ్యేదాని కంటే విఫలమయ్యేందుకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అభిషేక్ శర్మ దగ్గర సరైన బ్యాటింగ్ కూడా టెక్నిక్ లేదు.ఆడిన 8 ఇన్నింగ్స్‌ల్లో కేవలం ఒక మ్యాచ్‌లో మాత్రమే అభిషేక్ శర్మ అద్భుత



తెలంగాణ
జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








# రష్మిక బాటలో రుక్మిణి!

## టాలీవుడ్ పైన కన్ను

కన్నడ సోయగాలు టాలీవుడ్‌లో జెండా పాతడం కొత్తేమీ కాదు. గతంలో సౌందర్య నుంచి నేటి రష్మిక వరకు ఎందరో కన్నడ భామలు తెలుగు తెరపై స్టార్‌లుగా వెలిగిపోయారు.కన్నడ సోయగాలు టాలీవుడ్‌లో జెండా పాతడం కొత్తేమీ కాదు. గతంలో సౌందర్య నుంచి నేటి రష్మిక మందన్న  వరకు ఎందరో కన్నడ భామలు తెలుగు తెరపై స్టార్‌లుగా వెలిగిపోయారు. టాలీవుడ్ ఇచ్చే ఆదరణ, ఇక్కడ దక్కే రెమ్యూనరేషన్ వారిని ఇటు వైపు ఆకర్షిస్తున్నాయి. తాజాగా మరో కన్నడ సుందరి రుక్మిణి వసంత్ ఇప్పుడు ఇండస్ట్రీ హాట్ టాపిక్‌గా మారింది.రష్మిక మందన్న విషయానికొస్తే, ఆమె ఇక్కడ స్టార్‌గా ఎదగడమే కాకుండా నేషనల్ క్రష్‌గా గుర్తింపు పొందింది. అయితే తన మాతృభాష కంటే తెలుగు చిత్రాలకే ఆమె పెద్దపీట వేస్తోందనే నెపం కన్నడ అభిమానుల్లో ఉంది. ఇదే కారణంతో సోషల్ మీడియాలో ఆమెపై తరచూ విమర్శలు వస్తుంటాయి. అయినప్పటికీ ఆ ప్రతికూలతలను దాటుకుంటూ రష్మిక తన కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తోంది. ఇప్పుడు రుక్మిణి వసంత్ ప్రయాణం కూడా రష్మిక బాటలోనే సాగుతున్నట్లు కనిపిస్తోంది.'సప్త సాగరాలు దాటి' చిత్రంతో యువత మనసు దోచుకున్న ఈమె, ఇప్పుడు ఏకంగా ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ క్రేజీ ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకుంది. ఈ భారీ ఆఫర్‌తో ఆమె పేరు ఒక్కసారిగా పాన్ ఇండియా స్థాయిలో మారుమోగిపోతోంది. ఒకవైపు తెలుగులో ఇంతటి గుర్తింపు తెచ్చుకుంటూనే, మరోవైపు 'కాంతార చాప్టర్ 1'తో కన్నడలోనూ స్టార్ హోదాను దక్కించుకుంది. మాతృభాషలో స్టార్ హోదాను కాపాడుకుంటూనే, టాలీవుడ్‌లో టాప్ లీగ్ హీరోయిన్‌గా ఎదిగేందుకు ఆమె పావులు

